ప్రాస్పెక్టస్ మరియు అప్లికేషన్ ఫారం

2015 - 16

పదవ తరగతి & ఇంటర్మీడియట్

ANDHRA PRADESH STATE OPEN SCHOOL

GUNTUR - 522 001

e-mail : dirapsoshyd@yahoo.com, Help Line & Fax : 040 - 23299568

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఓపెన్ స్కూల్

గుంటూరు : పాత బస్టాండ్ ఎదురు, గవర్నమెంట్ (బి) హైస్కూల్ (ఉర్దు),
పరీక్షా భవన్, గుంటూరు - 522 001

www.apopenschool.org, e-mail: dirapsoshyd@yahoo.com, ఫోన్: 0863-2239151

ప్రవేశ విధానం మరియు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్


- అభ్యాసకులు సంబంధిత AI (స్టడీ సెంటర్)లో ప్రాస్పెక్టస్ కమ్ అప్లికేషన్ ఫారమ్‌ను ఉచితంగా పొందవచ్చు
- అభ్యాసకులు AI సెంటర్‌లో ఏ విధమైన చెల్లింపులు చేయనవసరం లేదు.
- ప్రాస్పెక్టస్‌ను జాగ్రత్తగా చదవాలి. అన్ని విధాల అర్హులైతే అప్లికేషన్‌లోని Appendix -A ను పూర్తి చేయాలి. పూర్తిచేసిన అప్లికేషన్ ఫారమ్‌ను, ధృవీకరణపత్రాలైన జనన ధృవీకరణపత్రం, విద్యార్హత సర్టిఫికేట్, కులధృవీకరణపత్రం (ఫీజు రాయితీ/ మినహాయింపు వర్తించే వారికి) నివాసధృవీకరణపత్రం (ఇతర రాష్ట్రాల / దేశాల అభ్యర్థులకు మాత్రమే), అశక్తత ధృవీకరణపత్రం మొదలైన వాటితో కలిపి స్టడీ సెంటర్‌లో సమర్పించాలి.
- **మీసేవ** కేంద్రాల ద్వారా తగినంత ఫీజు (రిజిస్ట్రేషన్ ఫీజు మరియు అడ్మిషన్ ఫీజు) చెల్లించాలి. అభ్యాసకులు తమ వ్యక్తిగత కాపీని తమ దగ్గరే పెట్టుకోవాలి.
- స్టడీసెంటర్ కోఆర్డినేటర్ అభ్యాసకుల అర్హతల వివరాలతో తృప్తిపడిన తర్వాత అప్లికేషన్ ఫారంపై సంతకం చేసి AI స్టాంప్(సీలు) వేయాలి.
- సంబంధిత వివరాలను అభ్యాసకులు మీసేవ కేంద్రాల ద్వారా ఆన్‌లైన్ రిజిష్టర్ చేయాలి. సర్వీస్ చార్జ్ రూ. 30/- చెల్లించాలి.
- అభ్యాసకుని ఫోటోగ్రాఫ్ మరియు సంతకాన్ని స్కాన్‌చేసి అప్లికేషన్ అప్‌లోడ్ చేయాలి.
- ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ అయిన తరువాత కోఆర్డినేటర్‌కు అప్లికేషన్ ప్రింట్‌అవుట్ కాపీని సంబంధిత పత్రాలతో కలిపి అందచేయాలి. ఈ ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ నిర్ణయించిన తేదీలోపు జరగాలి.
- ఆన్‌లైన్ అప్లికేషన్ ఫామ్ యొక్క ప్రింట్ అవుట్‌కాపీని, సంబంధిత ధృవీకరణపత్రాలను జతచేస్తూ, జిల్లా సమన్వయకర్త (District Coordinator) కు అడ్మిషన్ తేదీ పూర్తి అయిన వారంలోపు AI కోఆర్డినేటర్ సమర్పించాలి.
- అసంపూర్ణంగా ఉన్న అప్లికేషన్ ఫామ్, అభ్యాసకుని ఫోటో మరియు సంతకం లేని అప్లికేషన్ ఫామ్‌లు తిరస్కరించబడతాయి. మీసేవలో ఆన్‌లైన్ చేయడంతోనే మీ నమోదు గ్యారంటీ కాదు.
- జిల్లా విద్యాశాఖాధికారి ద్వారా నియమించబడిన అడ్మిషన్ కమిటీ మీ అప్లికేషన్ ఫారాలను పరిశీలించి మీ ప్రవేశాన్ని నిర్ధారణ చేస్తుంది.
- ప్రతి అభ్యాసకునికి ఇవ్వబడిన అడ్మిషన్ క్రమసంఖ్య, భవిష్యత్ కరస్పాండెంట్ కోసం రికార్డ్ చేయాలి.

Enclosures to be submitted along with Intermediate Application

1. Original SSC Pass Certificate along with Two Xerox Copies
2. Two attested Xerox Copies of Caste Certificate issued by MRO/ Tahasildar in case of claiming fee concession.
3. 2 Sets of attested Xerox Copies in case of claiming PHC / Ex-Servicemen concession.
4. Original Intermediate Failed Memo in case of claiming TOC along with Two Xerox Copies.
5. 3 Passport size colour photos : One to be pasted on Appendix A, One on Appendix B, One for Admission Register.
6. Residence Certificate in case of Candidates, who passed SSC from other State Boards.

Enclosures to be submitted along with SSC Application

1. TC/ Record Sheet of previous Qualification / proof of Date of Birth
2. Two attested Xerox Copies of Caste Certificate issued by MRO / Tahasildat in case of claiming fee concession.
3. 2 Sets of attested Xerox Copies in case of claiming PHC / Ex-Servicemen concession.
4. 3 Passport size colour photos
5. Residence Certificate in case of candidates from other States
6. Original SSC Failed Memo in case of Claiming TOC along with Two Xerox Copies.



శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు

గౌరవ ముఖ్యమంత్రి

ఆంధ్రప్రదేశ్

సందేశం



గౌరవ మానవ వనరుల అభివృద్ధి శాఖామాత్యులు
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, హైదరాబాద్

ఓపెన్ స్కూల్ అభ్యాసకులకు

సమాజ మనుగడకు విద్య మూలకారణం. విద్య ద్వారా విజ్ఞానం చేకూరుతుంది. ప్రతి ఒక్కరూ చదువుకోవడం మన రాష్ట్ర ముఖ్యలక్ష్యం. ఆధునిక సమాజంలో ఈ నాటికి కూడా పలు కారణాలతో చదువులకు దూరమైనవారు అన్ని వర్గాల్లో ఉన్నారు. వారందరికి ఓపెన్ స్కూల్ గొప్ప అవకాశం.

ఓపెన్ స్కూల్ ద్వారా అభ్యాసకులు తమకిష్టమైన సబ్జెక్టులతో, సెలవు రోజుల్లో కోర్సును పూర్తి చేయవచ్చు. ఇప్పటి వరకు ఎస్.ఎస్.సి. కోర్సులో 5,35,948 మంది అభ్యాసకులు నమోదు అయ్యారు. వారిలో 3,60,782 మంది ఉత్తీర్ణులయ్యారు. అదే విధంగా ఇంటర్మీడియట్ కోర్సులో 3,92,043 మంది నమోదు కాగా 2,43,931 మంది ఉత్తీర్ణులైనారు.

ఓపెన్ స్కూల్ ద్వారా కోర్సును పూర్తిచేసిన అభ్యాసకుల్లో కొందరు ఉద్యోగాలు, ప్రమోషన్లు పొందగా, ఎంతోమంది ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దూరవిద్య విధానంలో అందిస్తున్న ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ విద్యను కొనసాగించాలని, మంచి భవిష్యత్తును పొందాలని కోరుకుంటూ, అందరికీ శుభాకాంక్షలను తెలియజేస్తున్నాను.

అభినందనలతో

శ్రీ గంటా శ్రీనివాసరావు

MESSAGE



Principal Secretary,
Education Department,
Govt. of Andhra Pradesh,
Hyderabad.

Dear Learner,

I congratulate you for choosing the A.P. State Open School Society as the preferred option for continuing you studies. It offers courses in Open and Distance Learning mode (ODL). The courses are recognized by Government of Andhra Pradesh, Council of Boards of School Education in India (COBSE), Ministry of Human Resource Development (MHRD) and Department of Personnel and Training, Government of India for the purpose of Higher Studies and Employment anywhere in India.

The Programmes and course material are in Self Leaning Mode so that workin Men, Women and those who are away from studies over a long period of thime can study on their own. The 30 day Contact Programme is arranged only on Sundays and other Public Holidays at Study centres to enable the learners to clarify their doubts with subject counsellors.

I wish that learners will make use of this opportunity, enhance their knowledge/Qualifications and prosper in life.

With best wishes,

R.P. SISODIA, I.A.S.,

సందేశం



సంచాలకులు
ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఓపెన్ స్కూల్ సొసైటీ,
గుంటూరు

ప్రియమైన అభ్యాసకులారా !

ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ సోసైటీ భారతదేశంలోనే ప్రప్రథమ రాష్ట్ర సార్వత్రిక పాఠశాలగా 1991 లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే ఏర్పాటు చేయబడింది. 1991 నుండి 2008 వ సంవత్సరమువరకు ప్రాథమికోన్నత స్థాయి వరకు తరగతులను నిర్వహించింది. ఆ తరువాత 2008-2009 లో పదవ తరగతి ప్రారంభించి అభ్యాసకుల అవసరం, స్పందన మేరకు 2010-11 నుండి ఇంటర్మీడియట్ (APOSS) ను కూడా దూరవిద్య ద్వారా అందిస్తున్నది. గత 7 సంవత్సరాలుగా సుమారు 9,27,991 మంది అభ్యాసకులు ఈ కోర్సుల్లో నమోదుకాగా వీరిలో 6,04,713 మంది ఉత్తీర్ణులైనారు.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఓపెన్ స్కూల్ గుణాత్మక విద్యను అందించాలనే లక్ష్యంతో అభ్యసన విషయాలలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ పాఠ్య గ్రంథాలతో పాటు స్వయం అభ్యసన అనుపూరకసామగ్రిని కూడా రూపొందించి అభ్యాసకులకు ఉచితంగా అందిస్తున్నది. సరళమైన భాషలో, సులభరీతిలో, అభ్యాసకులు స్వయం అధ్యయనం చేయుటకు అనువుగా వ్రాయబడిన ఈ మోటీరియల్, బ్లూ ప్రింట్ ఆధారంగా పరీక్షలకు సిద్ధపడుటకు అనువుగా ఉంది. ఈ మోటీరియల్ తయారీలో నిష్ణాతులైన ఆచార్యులు, అధ్యాపకులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ పాఠ్య పుస్తకములన్నింటిని 2014-15 సంవత్సరము నందు పునర్ముద్రణ కావించి అభ్యాసకులకు అందుబాటులోనికి తీసుకువచ్చాము. అభ్యాసకులు, ఉపాధ్యాయులు తగినరీతిలో ఉపయోగించుకొని ప్రగతిని సాధించాలని ఆశిస్తూ, ఆకాంక్షిస్తూ .....

అభినందనలతో

పి. పార్వతి

(పి. పార్వతి)

ఓపెన్ స్కూల్

(SSC (10వ తరగతి) / ఇంటర్మీడియట్ కోర్సులు ఎంపిక చేసుకోవడానికి గల కారణాలు

1. అభ్యసన స్వేచ్ఛ (Freedom to Learn)

ఓపెన్‌స్కూల్ **"అందరికీ విద్య, అందుబాటులో విద్య"** అనే సూత్రాన్ని అనుసరిస్తూ అభ్యాసకులకు అభ్యసనలో పూర్తి స్వేచ్ఛను కల్పిస్తుంది. అనగా ఏమి నేర్చుకోవాలి? ఎలా నేర్చుకోవాలి? నేర్చుకోవడంలో సోపానాలు, నేర్చుకున్న జ్ఞానం ఎలా సొంతం చేసుకోవాలి? అనే వాటిలో స్వేచ్ఛ అన్నమాట. పరీక్షలకు ఎప్పుడు సిద్ధం కావాలి అనే అంశాలపై అభ్యాసకులకు సంపూర్ణ స్వేచ్ఛను కల్పిస్తుంది.

2. వెసులుబాటు (Flexibility)

అభ్యాసకులకు క్రింది అంశాలలో ఓపెన్ స్కూల్ ఎన్నో సౌకర్యాలు కల్పిస్తుంది.

- **విషయాల ఎంపిక (Choice of Subjects)**
  పట్టికల్లో పొందుపర్చిన విషయాల (సబ్జెక్టు) ఎంపికలో అభ్యాసకులకు పూర్తి స్వేచ్ఛ కల్పించబడింది.
- **ప్రవేశం (Admission)**
  అక్రిడిటెడ్ ఇనిస్టిట్యూషన్ (Accredited Institution) ఉన్నత పాఠశాల/ జూనియర్ కళాశాల ద్వారా మీరు ఎంపిక చేసుకున్న ఓపెన్ స్కూల్ కోర్సులో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రవేశం కల్పించబడుతుంది. ఇంటర్మీడియట్‌లో సైన్సు గ్రూపులో ప్రవేశం పొందగోరేవారు జూనియర్ కళాశాలల్లో మాత్రమే నమోదు చేసుకొనవలెను.
- **పరీక్షలు (Examinations)**
  ఓపెన్ స్కూల్ నిర్వహించే కోర్సుల్లో పబ్లిక్ పరీక్షలు సంవత్సరానికి రెండు సార్లు నిర్వహించబడతాయి.
  - ☞ ఐదు సంవత్సరాలలో తొమ్మిది పర్యాయాలు పరీక్షకు హాజరయ్యే అవకాశం ఉంది.
  - ☞ మీరు ప్రవేశం పొందిన మొదటి విద్యా సంవత్సరం మాత్రం విద్యా సంవత్సరం పూర్తైన తర్వాతనే మొదటి పరీక్షకు హాజరు కావల్సి ఉంటుంది.

3. కాలానుగుణమైనది (Relevant Course)

ఓపెన్ స్కూల్ అభ్యాసకుని నిత్య జీవితానికి ఉపయోగపడే విధంగా కాలానుగుణమైన విద్యా విషయక మరియు వృత్తి విద్యా సంబంధమైన కోర్సులను అభ్యసించేలా ప్రవేశపెట్టడం జరిగింది. దీని ద్వారా ఉన్నత చదువులకు, వృత్తి విద్యా కోర్సులకు వెళ్ళే అర్హత కూడా కల్పించబడుతుంది.

4. మార్కుల బదలాయింపు (Transfer of Credit)

(a) పదవతరగతి (SSC):

- భారతదేశంలోని COBSE చే గుర్తించబడిన సెకండరీ ఎడ్యుకేషన్ (SSC) బోర్డ్‌ల ద్వారా గానీ లేదా ఇతర రాష్ట్రాల ఓపెన్ స్కూలు ద్వారా గానీ గతంలో సాధారణ పరీక్షలు రాసి, అనుత్తీర్ణులైన విద్యార్థులు సైతం ఆయా పరీక్షల్లో పాసైన ఏవేని రెండు సబెక్టులను ఓపెన్ స్కూల్ కోర్సుకు బదిలీ చేసుకొనే అవకాశం కల్పించబడుతుంది. వివరాలు ఈ ప్రాస్పెక్టస్‌లోని సెక్షన్ 2.3లో ఇవ్వబడ్డాయి.

(b) ఇంటర్మీడియట్

- బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ (2 సం.లు) ఆంధ్రప్రదేశ్, తెలంగాణ / ఇతర రాష్ట్ర ప్రభుత్వాలచే గుర్తించబడిన బోర్డులు / నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూలింగ్ / ఇతర రాష్ట్రాల ఓపెన్ స్కూల్ ద్వారా ఇంటర్ పరీక్షలు రాసి అనుత్తీర్ణులైన విద్యార్థులు ఆయా పరీక్షలలో పాసైన ఏవేని రెండు సబెక్టులను ఇంటర్మీడియట్ ఓపెన్ స్కూల్ కోర్సుకు బదిలిచేసుకొనే అవకాశం కల్పించబడుతుంది. వివరాలు ఈ ప్రాస్పెక్టస్‌లోని సెక్షన్ 2.3లో ఇవ్వబడ్డాయి.

5. గుర్తింపు పొందిన గుణాత్మక విద్య (Recognized Quality Education)

గుణాత్మక విద్యను అందించడానికి ఓపెన్ స్కూల్‌కు అవసరమైన అన్ని రకాల చర్యలు చేపట్టింది. నియత పాఠశాలలో పదవ తరగతికి సమానమైన SSC స్థాయిలో పబ్లిక్ పరీక్షలు నిర్వహించి, ఉత్తీర్ణత సరిఫికెట్స్ ప్రదానం చేయుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఓపెన్ స్కూల్‌కు సంపూర్ణ అధికారాన్ని G.O. Rt. No. 723 తేది. 27.09.2008 ద్వారా కల్పించింది. నియత విద్యా విధానంలో ఇంటర్మీడియట్‌కు సమానమైన ఇంటర్మీడియట్ స్థాయి పబ్లిక్ పరీక్షలు నిర్వహించి ఉత్తీర్ణతా సర్టిఫికేట్స్ ప్రదానం చేయుటకు ప్రభుత్వం G.O. Ms. No. 170, తేది 04-09-2010, Higher Education (IE - IT) Department ద్వారా ఓపెన్ స్కూల్‌కు సంపూర్ణ అధికారాన్ని కల్పించింది. G.O. Ms. No. 64, Sch. Edu. (PE - Prog II) Dept. Dt. 1-8-2012 ప్రకారం OBE–3వ, 5వ, 8వ తరగతులను నిర్వహించుటకు (ఓపెన్ స్కూల్) కు అధికారం ఇవ్వబడింది. ఈ కోర్సులకు COBSE, MHRD, Dept. of Personal Training, Govt. of India వారి గుర్తింపు కలదు.

విషయ సూచిక

అభ్యాసకుల బాధ్యతలు

1. ఓపెన్ స్కూల్ - విభిన్నమైన పాఠశాల విద్యా వ్యవస్థ **11-17**

1.1 ఓపెన్ స్కూల్ లక్షణాలు – వెసులుబాట్లు

1.2 SSC ఉత్తీర్ణులు అనర్హులు / ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులు అనర్హులు

1.3 అధ్యయన ప్రణాళిక – SSC / ఇంటర్మీడియట్

2. ప్రవేశం 2014-15 **18-25**

2.1 ప్రవేశ పద్ధతులు

2.2 ప్రవేశానికి అవసరమైన అంశాలు

2.3 గుర్తించబడిన బోర్డుల జాబితా

2.4 మార్కుల బదలాయింపు (Transfer of Credit (TOC))

2.5 అడ్మిషన్ ఫీజు వివరాలు

2.6 అడ్మిషన్ ఫీజు ఎలా చెల్లించాలి

2.7 అడ్మిషన్ ధృవీకరణ

2.8 అడ్మిషన్ పొందిన పిదప కల్పించే ఇతర సౌకర్యాలు

2.9 అక్రిడిటెడ్ ఇనిస్టిట్యూట్ సమాచారం (Study Centre)

3. ఓపెన్ స్కూల్‌లో విద్యాబోధన ప్రక్రియ **26-27**

3.1 స్వయం అధ్యయన సామాగ్రి (Self Learning Material)

3.2 ముఖాముఖి తరగతులు

3.2(a) PCP షెడ్యూల్ – SSC / ఇంటర్మీడియట్ (ఓపెన్ స్కూల్)

3.3 దృశ్య శ్రవణ కార్యక్రమాలు

3.4 ట్యూటర్ మార్క్‌డ్ అసైన్‌మెంట్లు (TMA)

4. వృత్తి విద్యాకోర్సులు **28**

4.1 కోర్సుల వివరాల పట్టిక

4.1(A) SSC (Group - C) 4.1(B) ఇంటర్మీడియట్ (Group - C)

5. మూల్యాంకనము మరియు పరీక్షల విధానం **29-33**

5.1 పబ్లిక్ పరీక్షలు

5.2 క్రెడిట్ అక్యుమిలేషన్ (Credit Accumulation)

5.3 మార్కులను మెరుగుపర్చుకోవడం (Improvement of Performance)

5.4 మార్క్‌షీట్ మరియు సర్టిఫికెట్‌ల జారీ

5.5 పరీక్ష ఫీజుల వివరాలు

5.6 సర్టిఫికెట్ పొందే విధానం

5.7 జవాబు పత్రాల పునఃపరిశీలన

5.8 అక్రమ పద్ధతులు

5.9 విద్యా ప్రమాణము, SSC(ఓపెన్ స్కూల్) సర్టిఫికెట్ గుర్తింపు/ఇంటర్మీడియట్ (ఓపెన్ స్కూల్) సర్టిఫికెట్ గుర్తింపు

APPENDICES

Appendix A : Application form for Addmission to SSC(Open School) 34-35

Appendix B : Application form for Addmission to Intermediate (Open School) 36-37

Appendix C : G.O.Rt. No. 723 (School Education (Budget-SSA) Department) 38-41

Appendix D : G.O.Rt. No. 372 (SSC Equailency) 42

Appendix E : GO.Ms. No. 170 (Intermediate Course) 43-44

Appendix F : G.O.Rt. No. 96 (Equailancy Certificate fee exemption) 45-46

Appendix G : G.O.Ms. No. 64, Sch Edu (PE-PROG-II) Dept. Dt. 1-8-2012 (OBE Course) 47-48

Appendix H : G.O.Ms No. 170 (Examination concessions to differently abled candidates) 49-51

Appendix I : COBSE Recognition to Open School 52-53

Appendix J : NIOS Recognition to Open School 54

Appendix K : Office Memorandum 55-56

Appendix L : Ministry of Human Resource Development, Department of School Education & Literacy 57-58

Appendix M : List of Accredited Institutions (AIs) of APOSS districtwise. 59-84

అభ్యాసకుల బాధ్యతలు

- ప్రాస్పెక్టస్‌లోని సూచనలు జాగ్రత్తగా చదివిన తర్వాతనే మీకు అందజేయబడిన ఓపెన్ స్కూల్ అప్లికేషన్ ఫారంను నింపండి.
- అప్లికేషన్‌లో ఇవ్వబడ్డ అంశాలలోని ఏ అంశాన్ని ఖాళీగా ఉంచకండి.
- అవసరమైన సర్టిఫికెట్‌లను జత చేసి అప్లికేషన్ ఫారంను సమర్పించండి.
- ఉత్తీర్ణత చేయిస్తామని చేప్పేవారి మాటల ప్రభావానికి గురికాకండి.
- ప్రాస్పెక్టస్‌లో పేర్కొన్న ప్రవేశ మరియు పరీక్షల రుసుముల కన్నా ఎక్కువ ఎవరికీ చెల్లించకండి.
- అక్రిడిటెడ్ ఇనిస్టిట్యూషన్‌లలో ఏర్పాటు చేసిన విషయాలవారి ముఖాముఖి తరగతుల **(Personal Contact Programme)** కు తప్పనిసరిగా హాజరు కండి.
- మీరు ఎంచుకున్న ప్రతి సబ్జెక్టులో మూడు ట్యూటర్‌మార్కెట్ అసైన్‌మెంట్స్ **(TMAS)** మరియు మూడు పరీక్షలు (సంసిద్ధతాపరీక్ష-1, సంసిద్ధతా పరీక్ష-2, మోడల్ పరీక్ష) వ్రాయవలసి ఉంటుంది. పై మూడు పరీక్షలు వ్రాయకపోయినా, **TMA** సమర్పించకపోయినా, పబ్లిక్ పరీక్షలు వ్రాయుటకు అనుమతింపబడరు. ఒకవేళ వ్రాసిననూ మీఫలితాలు అసంపూర్ణంగా ప్రకటించబడును.
- పరీక్షల్లో కాపీ కొట్టడంగాని, ఒకరికి బదులు ఇంకొకరు పరీక్షలు రాయడం వంటి అక్రమపద్ధతులకు పాల్పడకండి.

2015-16 విద్యా సంవత్సరానికి ప్రవేశం పొందిన అభ్యాసకులు **SSC** (ఓపెన్ స్కూల్)/ ఇంటర్మీడియట్ (ఓపెన్ స్కూల్) పబ్లిక్ పరీక్షకు మొదటిసారిగా ఏప్రిల్ / మే **2016**లో హాజరు కావలసి ఉంటుంది.

మార్చి / ఏప్రిల్ **2015** లో **SSC** ఉత్తీర్ణులై **2015-16** విద్యా సంవత్సరానికి గాను ఇంటర్మీడియట్ (ఓపెన్ స్కూల్) లో ప్రవేశం పొందినవారు ఏప్రిల్ / మే **2016**ఃటలో జరిగే ఇంటర్మీడియట్ (ఓపెన్ స్కూల్) పబ్లిక్ పరీక్షకు మొదటిసారి **1** నుండి **4** సబ్జెక్టుల వరకు మాత్రమే వ్రాయడానికి అర్హులు.

- ఎప్పుడైనా ఓపెన్ స్కూల్ సమాచార నిమిత్తం ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుటకు మీ పేరు, చిరునామా, ఎన్‌రోల్‌మెంటు నెంబరులను రాయడం మరచిపోరాదు.

1. ఓపెన్ స్కూల్ - విభిన్నమైన పాఠశాల విద్యా వ్యవస్థ

చదువుకోవాలనే కోరిక గల వారి ఉజ్వల భవిష్యత్తుకు ఓపెన్‌స్కూల్ విద్యావకాశాన్ని కల్పిస్తుంది. నియత పాఠశాలలో 10వ తరగతి వరకు వివిధ కారణాల వలన చదువు కొనసాగించలేని మీలాంటి వారికోసం ముఖ్యంగా బాలికలు, మహిళలు, గ్రామీణ యువత, పనిచేయు స్త్రీ, పురుషులు, ఎస్సీలు, ఎస్టీలు, మైనారిటీలు మరియు ఇతరులకు విద్యనందించడమే ఓపెన్ స్కూల్ యొక్క ముఖ్య ఉద్దేశం. అందరికి విద్యను అందించే ఉద్దేశ్యంతో ఓపెన్ స్కూల్ 2008-09 విద్యా సంవత్సరం నుండి SSC(ఓపెన్ స్కూల్) కోర్సును అందిస్తుంది. అప్పటి నుండి రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో, జిల్లా విద్యాశాఖాధికారి అధీనంలో గుర్తించబడిన 990 విద్యా సంస్థలలో అడ్మిషన్ ప్రక్రియ ప్రారంభమైంది. 2010-11 నుండి ఓపెన్ స్కూల్ ఇంటర్మీడియట్ కోర్సును ప్రారంభించింది.

1.1 ఓపెన్ స్కూల్ లక్షణాలు - వెసులుబాట్లు

- **వయోపరిమితి (Age Limit) :**
  - (ఎ) ఎస్.ఎస్.సి.లో ప్రవేశానికి ఆ సంవత్సరం 31 ఆగష్టు నాటికి 14 సంవత్సరాలు నిండి ఉండాలి. గరిష్ట వయోపరిమితి లేదు.
  - (బి) ఇంటర్మీడియట్ ప్రవేశానికి ఆ సంవత్సరం 31 ఆగష్టు నాటికి 15 సంవత్సరాలు నిండి ఉండాలి. గరిష్ట వయోపరిమితి లేదు.
- **బోధనామాధ్యమం ఎంపిక (Choice in Medium of Instruction) :**
  - (ఎ) SSC(ఓపెన్ స్కూల్) కు గాను తెలుగు, ఉర్దూ, ఇంగ్లీష్, హిందీ మరియు ఒరియా మాధ్యమాలలో ఏదేని ఒక మాధ్యమాన్ని ఎంపిక చేసుకోవచ్చు.
  - (బి) ఇంటర్మీడియట్ (ఓపెన్ స్కూల్) కోర్సు తెలుగు, ఉర్దూ, ఇంగ్లీష్ మరియు హిందీ మాధ్యమాలలో నిర్వహించబడుతుంది.
- **విషయాల ఎంపిక : ఇంటర్మీడియట్ (ఓపెన్ స్కూల్) కోర్సులో గ్రూపు-ఎలో ఇంగ్లీష్ తప్పసరి**
  - (ఎ) SSC(ఓపెన్ స్కూల్) సర్టిఫికెట్‌తో ఉన్నత విద్య అభ్యసించాలనుకునేవారు ముందుగా వారు చేరబోయే బోర్డుల నియమ నిబంధనలను దృష్టిలో ఉంచుకోవాలి. తదనుగుణంగా SSC లో సబ్జెక్టులను ఎంపిక చేసుకోవాలి.

ఉదా: మన రాష్ట్రం ఇంటర్మీడియట్ బోర్డు జూనియర్ కాలేజీలలో చేరాలనుకునేవారు ఈ క్రింది 5 సబ్జెక్టులను తప్పక ఎంపిక చేసుకోవాలి. అవి ఒక భారతీయ భాష, ఇంగ్లీషు, గణితము, శాస్త్ర సాంకేతిక విజ్ఞానము మరియు సాంఘిక శాస్త్రాలను ఎంపిక చేసుకోవాలి. **ఇంటర్మీడియట్ (ఓపెన్ స్కూల్) లో సైన్స్‌గ్రూప్‌లో నమోదు చేసుకొనేవారికి కూడా ఇదే నిబంధన వర్తిస్తుంది.**

- **అదనపు సబ్జెక్టు (Additional Subject) : అభ్యాసకులు ఆసక్తి అవసరాన్ని బట్టి ఒక అదనపు సబ్జెక్టును ఆరవ సబ్జెక్టుగా ప్రవేశ సమయం**లో ఎంపిక చేసుకోవచ్చు.

- **విద్య మరియు వృత్తి సంబంధ విషయాల మిశ్రమం :** పదవ తరగతి (SSC) / ఇంటర్మీడియట్ కోర్సులను అర్ధవంతమైనవిగా రూపొందించుటకు విద్యా విషయాలతో పాటు ఒక వృత్తి విద్యా కోర్సును సెక్షన్ – 1.3లోని టేబుల్ 1(A), 1(B) ప్రకారం ఎంపిక చేసుకొనే అవకాశం కల్పించబడింది.
- **నిరంతర మూల్యాంకనం :** మీరు చదువుచున్న సమయంలో మీ ప్రగతిని ఎప్పటికప్పుడు పరీక్షలు మరియు ట్యూటర్ మార్క్డ్ అసైన్‌మెంట్స్‌లో (TMA) ద్వారా తెలుసుకోవచ్చు. ప్రతి సబ్జెక్టులో విద్యార్థి సంసిద్ధతా పరీక్ష –1, సంసిద్ధతాపరీక్ష–2, మోడల్‌పరీక్షవాసి మూడు TMAలను పూర్తి చేసి సమర్పించవలెను. లేనిచో పబ్లిక్ పరీక్షకు అనుమతించబడరు లేదా ఫలితం అసంపూర్ణమని ప్రకటించబడును.
- **సరళమైన పరీక్షా విధానం:** ఓపెన్ స్కూల్ సంవత్సరంలో రెండు మార్లు పబ్లిక్ పరీక్షలను నిర్వహిస్తుంది. మీ రిజిస్ట్రేషన్ అయిన ఐదు సంవత్సరాల కాలంలో తొమ్మిది పర్యాయాలు పబ్లిక్ పరీక్షలకు మీరు హాజరుకావచ్చు. అయితే మొదటిసారి మీరు అడ్మిషన్ పొందిన మొదటి సంవత్సరం తరువాత అంటే ఏప్రిల్/మే లో జరిగే మొదటి పబ్లిక్ పరీక్షకు అర్హులు. మిగతా నాలుగు సంవత్సరాల కాలంలో ప్రతి ఆరు నెలలకొకసారి నిర్వహించు పబ్లిక్ పరీక్షలకు హాజరు కావచ్చు.

  సాధారణంగా సంవత్సరంలో రెండు సార్లు నిర్వహించు పబ్లిక్ పరీక్షలు ఏప్రిల్ / మే మరియు అక్టోబర్ / నవంబర్‌లలో ఉంటాయి.

  ఇంటర్మీడియట్ (ఓపెన్ స్కూల్) లో ప్రవేశం పొందిన అభ్యర్థులకు SSC లో ఉత్తీర్ణత పొందిన రెండు సంవత్సరాల కాలపరిమితి దాటిన తర్వాత మాత్రమే ఇంటర్మీడియట్ (ఓపెన్ స్కూల్) పాస్ సర్టిఫికెట్ పొందుటకు అర్హత కలదు.

క్రెడిట్ అక్యూమిలేషన్ (Credit Accumulation) :

మీరు ఒకసారి ఒకటి అంతకన్నా ఎక్కువ సబ్జెక్టులలో పరీక్షలకు హాజరుకావచ్చు. ఈ పరీక్షలలో ఉత్తీర్ణత పొందిన సబ్జెక్టు మార్కులను నిర్ణీత 5 సంవత్సరాలలో కోర్సు పూర్తి అయ్యేంత వరకు అనగా మొత్తం సబ్జెక్టులలో ఎప్పుడు ఈ పరీక్షలలో ఉత్తీర్ణులైతే అప్పుడు SSC / ఇంటర్మీడియట్ పాస్ సర్టిఫికెట్ ఇవ్వబడును.

- **మార్కుల బదలాయింపు (Transfer of Credit (TOC)) :**
  (ఎ) ఇతర బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ నుండి SSC లో పాసైన ఏవేని 2 సబ్జెక్టుల మార్కులను SSC(ఓపెన్‌స్కూల్) సర్టిఫికెట్‌కై బదలాయించుకునే అవకాశం కలదు.

  (బి) గుర్తించబడిన ఇతర బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ / సెకండరీ బోర్డ్ ఆఫ్ సీనియర్ ఎడ్యుకేషన్ నుండి పాసైన 2 సబ్జెక్టుల వరకు మార్కులను ఇంటర్మీడియట్ ఓపెన్ స్కూల్ సర్టిఫికెట్‌కై బదలాయించుకునే అవకాశం కలదు. అయితే ఈ సబ్జెక్టులు ప్రస్తుతం ఓపెన్ స్కూల్ స్కీములోనివై ఉండాలి. TOC కి సంబంధించిన నియమాలు సెక్షన్ 2.4లో ఇవ్వబడ్డాయి.
- **ప్రవేశ కాల పరిమితి :** ఓపెన్ స్కూల్‌లోని ఏ కోర్సులోనైనప్పటికీ కోర్సులో రిజిస్ట్రేషన్ పొందిన నాటి నుండి 5 సం. వరకు ప్రవేశం చెల్లుబాటు అవుతుంది. మీరు తొమ్మిది లేక అంతకన్నా తక్కువ పబ్లిక్ పరీక్షలలో కూడా కోర్సును విజయవంతంగా పూర్తి చేసుకోవచ్చు.

1.2 ఏదేని ఇతర బోర్డుల ద్వారా ఉత్తీర్ణత సర్టిఫికెట్ కలిగియున్న వారికి ఓపెన్ స్కూల్ అదేకోర్సులో నమోదుకు అర్హత లేదు :

(ఎ) ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ మరియు ఇతర రాష్ట్రాల బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ ద్వారా SSC లో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు SSC(ఓపెన్ స్కూల్) లో నమోదుకు అర్హత లేదు. ఉత్తీర్ణులైన అభ్యర్థులెవరైనా విషయాన్ని దాచి ఉంచి, నమోదు అయ్యి ఉత్తీర్ణత పొందినట్లైతే, అట్టి అభ్యర్థుల ఉత్తీర్ణత సర్టిఫికెట్ రద్దు చేయబడుతుంది.

(బి) ఇంటర్మీడియట్ ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ ద్వారా గాని, ఇతర బోర్డుల ద్వారా గానీ, ఇతర రాష్ట్రాల సెకండరీ ఎడ్యుకేషన్ ద్వారా గానీ ఇంటర్మీడియట్‌లో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు ఇంటర్మీడియట్ ఓపెన్ స్కూల్ లో నమోదుకు అర్హతలేదు. ఉత్తీర్ణులైన అభ్యర్థులెవరైనా విషయాన్ని దాచి ఉంచి ఓపెన్ స్కూల్ కోర్సులో నమోదు చేసుకొని ఉత్తీర్ణత పొందినట్లైతే, అట్టి అభ్యర్థుల ఉత్తీర్ణతా సర్టిఫికెట్ రద్దు చేయబడుతుంది.

1.3 అధ్యయన ప్రణాళిక (Scheme of Studies)

(A) SSC కోర్సు ఓపెన్‌స్కూల్ : SSC కోర్సుకు సంబంధించిన అధ్యయన ప్రణాళిక టేబుల్ 1(A) లో చూపబడింది. SSC కోర్సు సర్టిఫికెట్ పొందాలంటే కనీసం 5 సబ్జెక్టులలో ఉత్తీర్ణులు కావాలి. అవి గ్రూపు – ఎ లో 1 లేదా 2 భాషలు, గ్రూపు – బి లో కనీసం 2 భాషేతర విషయాలు (Subjects) మరియు గ్రూపు – సి నుండి ఒక వృత్తి విద్యా కోర్సు కలిపి మొత్తం 5 సబ్జెక్టులు. అయితే గ్రూపు – సి లోని వృత్తి విద్యా సబ్జెక్టు ఎంపిక ఐచ్ఛికం (Optional). ఒక వేళ వృత్తి విద్యా సబ్జెక్టు ఎంచుకోగోరినట్లయితే 5వ విషయంగా గ్రూపు – ఎ లేదా గ్రూపు – బి లో నుండి ఒక సబ్జెక్టును ఎంచుకోవాలి (మొత్తం 5 సబ్జెక్టులు). సెక్షన్ 1.1లో తెలిపిన విధంగా మీరు అదనంగా మరొక సబ్జెక్టు (ఆరవ సబ్జెక్టుగా) ఎంచుకోవచ్చు.

టేబుల్ 1(A) SSC(Open School)

అకడమిక్ మరియు వృత్తి విద్యా కోర్సుల అధ్యయన ప్రణాళిక :

గ్రూపు ఎ	గ్రూపు బి	గ్రూపు సి
201 హింది	211 గణితం	844 వెల్డింగ్
202 ఇంగ్లీషు	212 శాస్త్ర మరియు సాంకేతిక విజ్ఞానము	845 తాపీపని
204 మరాఠి	213 సాంఘిక శాస్త్రము	842 ఎలక్ట్రీషియన్ & హౌస్ వైరింగ్
205 తెలుగు	214 ఆర్థిక శాస్త్రము	863 ఆటోమొబైల్ మెకానిజమ్
206 ఉర్దూ	215 బిజినెస్ స్టడీస్	822 టైలరింగ్ & డ్రస్‌ల తయారీ
208 కన్నడ	216 గృహ విజ్ఞానము	870 బ్యూటీషియన్ & హెల్త్ కేర్
233 ఒరియా	222 మనోవిజ్ఞాన శాస్త్రము	846 కార్పెంటరీ
237 తమిళం	223 భారతీయ సంస్కృతి మరియు వారసత్వం	851 కంప్యూటర్ కోర్సు
		853 ప్రీ స్కూల్ టీచర్ ట్రైనింగ్
		841 సెల్‌ఫోన్ మెకానిజం

గమనిక: 1. శాస్త్ర మరియు సాంకేతిక విజ్ఞానం (212) యొక్క ప్రాక్టికల్స్ PCP సమయంలోనే AI లో నిర్వహించడును. దీనికి ప్రత్యేకంగా ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించబడవు.

సబ్జెక్టుల ఎంపిక సులభంగా క్రింద ఇవ్వబడింది.

(i) 5 సబ్జెక్టుల ఎంపిక:

క్రమసంఖ్య	గ్రూపు ఎ	గ్రూపు బి	గ్రూపు సి	మొత్తం
1	1	4	0	5
2	2	3	0	5
3	2	2	1	5
4	1	3	1	5

(ii) అదనపు సబ్జెక్టు : ఆరు సబ్జెక్టుల ఎంపిక :

క్రమసంఖ్య	గ్రూపు ఎ	గ్రూపు బి	గ్రూపు సి	మొత్తం
1	1	5	0	6
2	1	4	1	6
3	2	4	0	6
4	2	3	1	6
5	3	3	0	6
6	3	2	1	6

(B) ఇంటర్మీడియట్ (Open School):

ఇంటర్మీడియట్ కోర్సు : ఇంటర్మీడియట్ కోర్సుకు సంబంధించి అధ్యయన ప్రణాళిక టేబుల్ 1(B) లో చూపబడింది. ఇంటర్మీడియట్ కోర్సు సర్టిఫికెట్ పొందాలంటే కనీసం 5 సబ్జెక్టులలో ఉత్తీర్ణులు కావాలి. అవి

గ్రూపు ఎ లో 1 లేదా 2 భాషలు. ఇంగ్లీషు తప్పనిసరి.

గ్రూపు బి లో కనీసం 2 భాషేతర విషయాలు (Subjects) మరియు

గ్రూపు సి నుండి ఒక వృత్తి విద్యాకోర్సు కలిపి మొత్తం 5 సబ్జెక్టులు. అయితే గ్రూపు సి లోని వృత్తి విద్యా సబ్జెక్టు ఎంపిక ఐచ్ఛికం (Optional). ఒకవేళ వృత్తి విద్యా సబ్జెక్టును 5వ విషయంగా ఎంచుకోగోరినట్లయితే గ్రూపు ఎ లో నుండి 1 లేక 2 సబ్జెక్టులు, గ్రూపు బి లో నుండి 2 లేక 3 సబ్జెక్టులు ఎంచుకోవాలి. మొత్తం 5 సెబ్జెక్టులు.

సబ్జెక్టుల ఎంపిక సులభంగా క్రింద ఇవ్వబడింది.

(i) 5 సబ్జెక్టుల ఎంపిక: గ్రూప్ (A) లో ఇంగ్లీష్ తప్పనిసరి. అదిగాక మిగిలిన నాలుగు భాషల నుండి తమకిష్టమైన భాషను ఎంపిక చేసుకోవచ్చు.

క్రమసంఖ్య	గ్రూపు ఎ	గ్రూపు బి	గ్రూపు సి	మొత్తం
1	1	4	0	5
2	2	3	0	5
3	2	2	1	5
4	1	3	1	5

(ii) అదనపు సబ్జెక్టు : (ఆరవ సబ్జెక్టు)తో కలిపి 6 సబ్జెక్టుల ఎంపిక :

క్రమసంఖ్య	గ్రూపు ఎ	గ్రూపు బి	గ్రూపు సి	మొత్తం
1	1	5	0	6
2	1	4	1	6
3	2	4	0	6
4	2	3	1	6

ఓపెన్ స్కూల్ సర్టిఫికెట్‌ను ఉన్నత చదువులకు ఉపయోగించుకోదలచిన వారు భవిష్యత్తులో వారు చేయాలనుకున్న కోర్సులను, విశ్వవిద్యాలయాల యొక్క ప్రవేశ అర్హతలను దృష్టిలో ఉంచుకొని ఇంటర్మీడియట్ (ఓపెన్ స్కూల్) సబ్జెక్టులను ఎంచుకోవాల్సి ఉంటుంది.

- **ఉన్నత విద్యను అభ్యసించాలని కోరుకునే అభ్యాసకులకు సూచనలు (Guidelines to learners who want to study Higher Course):**

(i) **ఇంజనీరింగ్ కోర్సులో చేరడానికి అర్హతలు :** ఇంటర్మీడియట్ కోర్సులో గణితం, భౌతికశాస్త్రం, రసాయనశాస్త్రం మరియు ఇంగ్లీష్ సబ్జెక్టులతో ఉత్తీర్ణతపొంది ఉండాలి.

(ii) **మెడికల్, అగ్రికల్చర్ మరియు వెటర్నరీ కోర్సుల్లో చేరడానికి అర్హతలు :** ఇంటర్మీడియట్ కోర్సులో జీవశాస్త్రం, భౌతికశాస్త్రం, రసాయనశాస్త్రం మరియు ఇంగ్లీష్ సబ్జెక్టులతో ఉత్తీర్ణతపొంది ఉండాలి.

(iii) **B.A/B.Com/B.Sc/B.Sc (Home Science) / BBM కోర్సుల్లో చేరడానికి :** గుర్తింపు పొందిన ఇంటర్మీడియట్ బోర్డు ఎడ్యుకేషన్ / సీనియర్ సెకండరీ / (ఓపెన్ స్కూల్) ఇంటర్మీడియట్ లేదా సమానమైన కోర్సులో పాసై ఉన్నవారు, ప్రస్తుత నిబంధనల (Norms) ననుసరించి ఈ డిగ్రీకోర్సుల్లో చేరడానికి అర్హత కల్గి ఉంటారు.

విభిన్న డిగ్రీకోర్సుల్లో చేరడానికి ఈ క్రింది షరతులను పూర్తిచేయవలసి ఉంటుంది B.Sc కోర్సు : B.Sc కోర్సులో మీరు కోరుకునే సబ్జెక్టు సమ్మేళనం (Group of subjects) కి సంబంధించిన రెండు సబ్జెక్టులలో మీరు మీ సంబంధిత అర్హత కల్గిన కోర్సులో (ఇంటర్మీడియట్) ఉత్తీర్ణులై ఉండాలి. రెండు సబ్జెక్టులు సాధారణ సంబంధిత సబ్జెక్టులుండాలి. ఒక వేళ B.Sc గణితంలో డిగ్రీ చేయాలనుకున్నవారు. అర్హత కల్గిన కోర్సులోని సబ్జెక్టు గ్రూపులో గణితం చదివి ఉండాలి.

(iv) ఇంటర్మీడియట్ (ఓపెన్ స్కూల్) లో మొత్తంలో 45% మార్కులతో పాసైనవారు D.Ed కు అర్హులు. (S.C., S.T. లకు 40%)

Specifications of Eligibility :

Group subjects in B.Sc. Course	Group Subjects in (Qualifying Examination) Intermediate
a) Maths, Physics and Chemistry	Maths, Physical Sciences
b) Maths, PHysics and Electronics	Maths, Physical Sciences
c) Maths, Physics & Comp Sci.	Maths, Physics and Comp. Sci.or Maths, Physical Sciences
d) Maths, Stat, & Comp. Sci.	Maths, Physics and Comp. Sci. or Maths, Physical Sciences or Maths, Eco., and Commerce
e) Maths, Physics and Geology	Maths, Physical Sciences
f) Physics, Chem. & Geology	Biological Sciences and Physical Sciences or Maths, Physical Sciences
g) Chemistry, Botany & Zoology	Biological Sciences and Physical Sciences
h) Chem. Zoology & Fisheries	Biological Sciences and Physical Sciences
i) Chem. Botany and Geology	Biological Sciences and Physical Sciences
j) Chem. Zoology and Geology	Biological Sciences and Physical Sciences
k) Chem. Botany & Agriculture	Biological Sciences and Physical Sciences
l) B.Sc. Home Science	First preference Inter Home Sci. or Biological Science and Physical sciences
m) Micro-Biology, Bio-chem, and Aquaculture	+2 Course with Biology and Physical Sciences or any equivalent qualification
n) Botany, Genetics & Chemistry	+2 Course with Biology and Physical Science or any equivalent qualification
o) Micro-Biology, Bio-Chem., and Applied Nutrition & Public Health	a) Intermediate course with Bi.P.C b) +2 course with Bi.P.C c) P.U.C with Bi.P.C

టేబుల్ 1(B) : ఇంటర్మీడియట్

అకడమిక్ మరియు వృత్తి విద్యా కోర్సుల అధ్యయన ప్రణాళిక :

గ్రూపు ఎ	గ్రూపు బి	గ్రూపు సి
301 హింది	311 గణితం	460 హోటల్ ఫ్రంట్ ఆఫీస్ ఆపరేషన్
302 ఇంగ్లీష్ (తప్పనిసరి)	312 భౌతికశాస్త్రము*	462 సాయిల్ అండ్ ఫెర్టిలైజర్ మేనేజ్‌మెంట్
305 తెలుగు	313 రసాయన శాస్త్రము*	426 అప్పరల్ ఫ్యాషన్ డిజైనింగ్
306 ఉర్దూ	314 జీవశాస్త్రము*	404 ఎర్లీ చైల్డ్ హుడ్ కేర్ & ఎడ్యుకేషన్
310 అరబిక్	315 చరిత్ర	430 కంప్యూటర్ సైన్స్
	316 భౌగోళిక శాస్త్రము	432 చిత్రకళలు(పెయింటింగ్)*
	317 రాజనీతి శాస్త్రము / పౌరశాస్త్రము	
	318 అర్ధశాస్త్రము	
	319 వాణిజ్య/వ్యాపార శాస్త్రము	
	320 వ్యాపార గణక శాస్త్రము	
	321 గృహవిజ్ఞాన శాస్త్రము*	
	328 మనోవిజ్ఞాన శాస్త్రము	
	331 సామాజిక శాస్త్రము	
	335 మాస్ కమ్యూనికేషన్	

గమనిక : (*) గుర్తుల సబ్జెక్టులకు థియరీ మరియు ప్రాక్టికల్స్ ఉంటాయి.

- మిగిలిన అన్ని సబ్జెక్టులకు 100 మార్కులకు పరీక్ష ఉంటుంది.
- ప్రాక్టికల్ రికార్డు తప్పనిసరిగా సమర్పించాలి.

2 ప్రవేశం 2015 - 2016
(Admissions 2015-2016)

2.1 (ఎ) SSC (ఓపెన్ స్కూల్) ప్రవేశ పద్ధతులు

- ఓపెన్ స్కూల్ రూపొందించిన ప్రాస్పెక్టస్‌ను AI లలో పొందవచ్చును.
- అక్రిడిటెడ్ ఇనిస్టిట్యూషన్‌లలో గరిష్టంగా 200 మంది అభ్యాసకులకు ప్రవేశం కల్పించబడుతుంది.

2.1 (బి) ఇంటర్మీడియట్ ఓపెన్ స్కూల్ ప్రవేశ పద్ధతులు

- ఓపెన్ స్కూల్ రూపొందించిన ప్రాస్పెక్టస్‌ను AI లలో పొందవచ్చును.
- పదవ తరగతి / సెకండరీ కోర్సులో పాసయిన అభ్యర్థులు మరియు ఇంటర్మీడియట్ / ఇతర బోర్డుల ద్వారా XII తరగతిలో ఫెయిలయిన అభ్యర్థులకు ఇంటర్మీడియట్ (ఓపెన్ స్కూల్) లో గరిష్టంగా 200 మంది, సైన్స్ గ్రూప్‌లో 80 మంది అభ్యాసలకు ప్రవేశం కల్పించబడుతుంది.
- సైన్ విద్యార్థులకు కేవలం జూనియర్ కళాశాలల్లో మాత్రమే ప్రవేశం కలదు.

SSC(ఓపెన్ స్కూల్) మరియు ఇంటర్మీడియట్ (ఓపెన్ స్కూల్)

అప్లికేషన్ ఫారంను ఈ క్రింది తెలిపిన తేదీలలో తీసుకొని సమర్పించవలెను.

క్రమ సంఖ్య	విషయం	తేదీలు
1.	ప్రాస్పెక్టస్, అడ్మిషన్ ఫారం	తేది 20-7-2015 నుండి 10-10-2015
2.	పూర్తిచేసిన అడ్మిషన్ ఫారం సమర్పించుటకు చివరి తేది	
	ఎ) నిర్ణీత ఫీజుతో	తేది 20-07-2015 నుండి 19-09-2015
	బి) నిర్ణీత మరియు లేటు ఫీజుతో	తేది 20-09-2015 నుండి 10-10-2015

- నిర్ణయించిన అడ్మిషన్ ఫీజు వివరాలు సెక్షన్ 2.5లో చూడవచ్చు.
- అప్లికేషన్ ఫారం నింపటానికి ముందు ప్రాస్పెక్టస్‌లో ఇచ్చిన సూచనలను జాగ్రత్తగా చదివి అప్లికేషన్ ఫారం పూర్తి చేయాల్సి ఉంటుంది.
- పూర్తిచేసిన అప్లికేషన్ ఫారంను AI కోఆర్డినేటర్ ధృవీకరించిన తరువాత **మీ సేవ** కేంద్రంలో నిర్ణీత ఫీజు చెల్లించి రిజిస్టరు చేసుకోవలెను. తరువాత అప్లికేషన్ జతపరచిన ధృవీకరణ పత్రములు మరియు ప్రింట్ అవుట్ కాపీ ఒకటి AI కో ఆర్టినేటర్‌కు, ఇచ్చి ఒక కాపీని మీరు భద్రపరుచుకొనవలెను.
- AI లో సీట్ల సంఖ్య పరిమితం కాబట్టి మీరు నింపిన అప్లికేషన్‌కు జత చేయవలసిన సర్టిఫికేట్ కాపీతో సహా ఆన్‌లైన్‌లో చెల్లించిన రిసిప్ట్‌తో కలిపి మీరు కోరుకున్న AI లో సమర్పించాలి. మొదటగా వచ్చిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.

2.2 (ఎ) SSC(ఓపెన్ స్కూల్) ప్రవేశానికి అవసరమైన అంశాలు – సమర్పించవలసిన పత్రాలు

టేబుల్ 2(A) SSC(Open School)

అంశాలు	SSC
(i) కనీస వయస్సు	ప్రవేశం పొందు విద్యా సం. ఆగష్టు 31, నాటికి అభ్యాసకుని వయస్సు 14 సంవత్సరాలు నిండి ఉండాలి.
ధృవీకరణ పత్రాలు	1. మున్సిపల్ అధికారి/ తహశీల్‌దారు/ జిల్లా జనన మరణ రిజిస్ట్రారు జారీ చేసిన అటెస్టెడ్ కాపీ. 2. అభ్యాసకుని పుట్టిన తేదీని తెలిపే ఏదేని పాఠశాల రికార్డు షీట్ / టి.సి. సమర్పించాలి. (2 జిరాక్స్ కాపీలతో), వీటిలో ప్రభుత్వ పాఠశాలలో వారైతే ప్రధానోపాధ్యాయుడు ధృవీకరించిన పత్రము, ప్రైవేటు పాఠశాలలో చదివిన విద్యార్థి అయితే ఆ పాఠశాల ఇచ్చిన సర్టిఫికెట్‌ను Dy. E.O/DEO గారు ధృవీకరించాలి.
చదివిన యాజమాన్య	
(ii) కనీస విద్యార్హతలు	ఏమీ లేవు 1. అయితే అభ్యాసకుడు తాను పదవ తరగతి చదవగలిగే పరిజ్ఞానం కలిగి ఉన్నాననే సొంత ధృవీకరణ పత్రంపై సంతకం చేసి ఇవ్వాలి. 2. గతంలో ఏదేని పాఠశాలలో చదివిన తరగతులకు సంబంధించిన పత్రముల Record Sheet / T.C కాపీలను జతచేయవలెను.
(iii) నివాస ధృవీకరణ	3. నివాసం తాలూకూ సాక్ష్యం కొరకు సంబంధిత తహశీల్‌దారు లేదా స్థానిక మున్సిపల్ అధికారి ధృవీకరించిన నివాస పత్రమును జత పరచవలెను.

గమనిక : ఒకసారి అప్లికేషన్ ఫారంలో పుట్టిన తేదీని ప్రకటించాక దానిని మార్చడం జరుగదు.

2.2 (బి) ఇంటర్మీడియట్(ఓపెన్ స్కూల్)లో ప్రవేశానికి అవసరమైన అంశాలు–సమర్పించవలసిన పత్రాలు

టేబుల్ 2(B) ఇంటర్మీడియట్ (ఓపెన్ స్కూల్)

అంశాలు	ఇంటర్మీడియట్
(i) కనీస వయస్సు	ప్రవేశం పొందు విద్యా సం. ఆగష్టు 31 నాటికి అభ్యాసకుని వయస్సు 15 సంవత్సరాలు నిండి ఉండాలి.
ధృవీకరణ పత్రాలు	పుట్టిన తేదీ గల ధృవీకరించబడిన మెట్రిక్యులేషన్ / సెకండరీ సర్టిఫికెట్ యొక్క అటెస్టెడ్ కాపీ (2 జిరాక్స్ కాపీలు).
(ii) కనీస విద్యార్హతలు (Minimum Educational Qualification)	గుర్తింపు పొందిన బోర్డుల ద్వారా సెకండరీ ఎగ్జామినేషన్ SSC – ఉత్తీర్ణతా సర్టిఫికెట్.
(iii) నివాస ధృవీకరణ జతపరచాలి.	ఇతర రాష్ట్రాలలో SSC పాసైన వారు నివాస ధృవీకరణ పత్రం

గమనిక : గుర్తించబడిన బోర్డుల జాబితా : 2.3 సెక్షన్‌లోని గుర్తించబడిన బోర్డులో చదివి SSC లో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు మాత్రమే ఇంటర్మీడియట్ కోర్సు ఓపెన్ స్కూల్‌లో నమోదు అవకాశం కలదు. ఈ క్రింది జాబితాను గమనించండి.

2.3 LIST OF RECOGNIZED BOARDS / COUNCILS / OPEN SCHOOLS

Sl. No.	Council of Baords and Recognized Boards
1	Board of Intermediate Education, Vidya Bhavan, Nampally, Hyderabad
2	Board of Secondary Education, Chappel Road, Nampally, Hyderabad
3	A.P. Open School Society, Government of Andhra Pradesh, Opp. L. B. Stadium 'E' Gate, S.C.E.R.T Campus, III Floor, Basheerbagh, Hyderabad
4	Assam Higher Secondary Education Council, Bamunimaidam, Guwahati
5	Board of Secondary Education, ASSAM
6	Bihar School Examination Board, Budh Marg, Patna
7	Bihar Board of Open Schooling & Examination, Chanakya National Law University Campus, Nyay Nagar, Mithapur, Patna
8	Bihar State Madrasa Education Board, 5, Vidyapati Marg, Patna
9	Bihar Sanskrit Shiksha Board, 414 F, Govindayan, East Boaring Canal Road, Patna
10	Banashtali Vidyapith, P.O. Banasthali, Vidyapith
11	Central Board of Secondary Education, 2, Community Centre, Shiksha Kendra, Preet Vihar, Delhi
12	Chattisgarh Board of Secondary Education, Pension Bada, Raipur
13	Chattisgarh State Open School, Pension Bada, Raipur
14	Chattisgarh Sanskrit Board, Pension Bada, Raipur
15	Chattisgarh Madrasa Board, A-55, Street No. 4, Katara Talab, (C.G), Raipur
16	Council of the Indian School Certificate Examinations, Plot No.35 & 36, M.B. Road, Sector VI, Pushp Vihar, Saket, New Delhi
17	Dayalbagh Educational Institute (Deemed University), Dayalbagh, Agra
18	Goa Board of Secondary and Higher Secondary Education, Alto Betim, Berdez, Goa
19	Gujarat Secondary & Higher Secondary Education Board, Sector 10-B, Near Old Sachivalaya, Gandhinagar
20	Board of School Education, Haryana, Hansi Road, Bhiwani
21	H.P. Board of School Education, Gyana Lok Parisar, Civil Lines, Dharmasala, Kangra
22	J & K State Board of School Education, Rehari Colony, Jammu (Nov to April), New Campus Bemina, Bye Pass, Srinagar (May to Oct)
23	Jharkand Academic Council, Ranchi, Gyandeep Campus, Bargawan, Namkum, Ranchi
24	Government of Karnataka, Deptt. Of Pre-University Education, 18th Cross, Sampige Road, Malleswaram, Bangalore
25	Karnataka Secondary Education Examination Board, 6th Cross, Malleswaram, Bangalore
26	Kerala Board of Public Examination Pareeksha Bhawan, Poojapura, Thiruvananthapuram
27	Kerala Board of Higher Secondary Examination, Housing Board Buildings, Santhi Nagar, Thiruvananthapuram
28	Maharashtra State Board of Secondary and Higher Secondary Education, S.R. No. - 832-A, Final Plot No-178,179, Near Balchitrawani, Behind Agharkar Research Institute, Bhamburda, Shivajinagar, Pune
29	Board of Secondary Education, Shivaji Nagar, Bhopal, Madhya Pradesh
30	M.P. State Open School, School Education Department, Govt. of M.P., Shivajinagar, Bhopal
31	Maharishi Patanjali Sanskrit Sansthan, Tulsinagar, Bhopal, Madhya Pradesh
32	Board of Secondary Education, Babupara, Imphal, Manipur
33	Council of Higher Secondary Education, Babupara, Imphal, Manipur
34	Meghalaya Board of School Education, West Garo Hills, Tura, Meghalaya
35	Mizoram Board of School Education, Chaltlang, P.O. Ramhlan, Aizwal
36	Nagaland Board of School Education, Post Box. 613, Kohima
37	National Institute of Open Schooling, A-24-25, Insituttional Area, Sector-62, NOIDA
38	Council of Higher Secondary Education, Orissa, C-2 Prajnapitha, Samantapur, Bhubaneswar
39	Board of Secondary Education, Bajrakabati Road, Cuttack
40	Punjab School Education Board, Vidya Bhawan, SAS Nagar Phase-8, Mohali
41	Board of Secondary Education, Jaipur Road, Ajmer, Rajasthan
42	Rajasthan State Open School, 2-2 A, Jhalana Doongri, Jaipur
43	State Board of School Examinations & Board of Higher Secondary Examinations, Directorate of Govt. Examinations, College Road, Chennai
44	Tripura Board of Secondary Education, P.N. Complex, Gurkha Basti, P.O. Kunjaban, Agartala, Tripura West
45	U.P. Board of High School & Intermediate Education, Allahabad
46	U.P. Sec. Sanskrit Education Council, Sanskrit Bhawan, 2 Shahmeena Road, Lucknow
47	Board of School Education, Uttarakhand, Ram Nagar, Nainital
48	West Bengal Board of Secondary Education, Nivedita Bhawan, Block DJ-8, Sect.III, Vidhan Nagar, Kolkatta
49	W.B. Council of Higher Seconary Education, Vidyasagar Bhavan, 9/2, D.J. Block, Sector-II, Salt Lake, Kolkata
50	West Bengal Board of Primary Education, Acharya Prafulla Chandra Bhavan, DK 7/1, Sector-2, Salt Lake City, Kolkata
51	Wes Bengal Board of Madrasah Education, Begum Rokaiya Bhavan, 19 Haji Md. Mohan Square, Kolkata
52	West Bengal Council of Rabindra Open Schooling, Bikash Bhavan (2nd Floor) East Block, Salt Lake, Kolkata

2.4 మార్కుల బదలాయింపు (Transfer of Credit)

(ఎ) SSC(ఓపెన్ స్కూల్) కోర్సుకు మార్కుల బదలాయింపు:

కౌన్సిల్ ఆఫ్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (COBSE) చే గుర్తింపు పొందిన భారతదేశంలోని సెకండరీ ఎడ్యుకేషన్ బోర్డులలో అనుత్తీర్ణులైన పదవ తరగతి విద్యార్థులు కనీసం ఒక సబ్జెక్టులో పాసైనను, ఓపెన్ స్కూల్ సెకండరీ కోర్సులో ప్రవేశం పొంది, మార్కులు బదలాయించుకునే సౌకర్యం కలదు.

మీరు ఈ సౌకర్యాన్ని గరిష్టంగా ఏదేని రెండు సబ్జెక్టులవరకు వినియోగించుకోవచ్చు. ఐతే ఈ సబ్జెక్టులలో కనీసం 35% మార్కులతో గత ఐదు సంవత్సరాలలో పాసై ఉండాలి. అనగా 2011 మార్చి / జూన్ తరవాత పాసై ఉండాలి. ఈ సబ్జెక్టులు SSC(ఓపెన్ స్కూల్) కోర్సు అధ్యయన ప్రణాళికలోనివై ఉండాలి.

మీరు TOC సదుపాయాన్ని వినియోగించుకోదల్చిన సబ్జెక్టుల పూర్తి వివరాలు, మార్కులను అడ్మిషన్ ఫారంలో తెలిపి, దానితో పాటు సంబంధిత బోర్డువారు జారీ చేసిన **ఒరిజినల్ మార్కుషీటును** జతపర్చాలి. ఈ సదుపాయం పొందగోరే వారు ఇట్లు బదలాయించుకునే సబ్జెక్టులకై ఒక సబ్జెక్టుకు 100/- రూపాయలు చొప్పున పరీక్షా సమయంలో ఫీజు చెల్లించాల్సి ఉంటుంది.

పదవతరగతిలో ద్వితీయ భాషగా చదివిన సబ్జెక్టుకు TOC కి అవకాశంలేదు. ఉదా: హిందీ (పాస్ మార్కులు 35 మార్కులు కాదు కనుక)

గమనిక: TOC సదుపాయం పొందగోరే అభ్యాసకునికి ప్రస్తుతం చదువుతున్న మీడియం, తాను చదివిన మీడియం ఒకటై ఉండాలి.

2.4 (బి) ఇంటర్మీడియట్ (ఓపెన్ స్కూల్) కోర్సు మార్కుల బదలాయింపు :

గుర్తింపుపొందిన స్కూల్/సెకండరీ ఎడ్యుకేషన్ ద్వారా అనుత్తీర్ణులయిన సీనియర్ సెకండరీ విద్యార్థులు కనీసం ఒక సబ్జెక్టులో పాసైనను, ఇంటర్మీడియట్ (ఓపెన్ స్కూల్) కోర్సులలో ప్రవేశం పొంది, మార్కులు బదలాయించుకునే సౌకర్యం కలదు. మీరు ఈ సౌకర్యాన్ని గరిష్టంగా ఏవేని రెండు సబ్జెక్టుల వరకు వినియోగించుకోవచ్చు. ఈ సబ్జెక్టులో ఇంటర్ మొదటి మరియు రెండవ సంవత్సరములలో పాసై ఉంటేనే ఆ సబ్జెక్టును TOC గా వినియోగించుకునే అవకాశం కలదు. ఐతే ఈ సబ్జెక్టులలో కనీసం 35% మార్కులతో గత ఐదు సంవత్సరాలలో పాసై ఉండాలి. అనగా 2011 మార్చి/మే లో పాసై ఉండాలి. ఈ సబ్జెక్టులు ఇంటర్మీడియట్ (ఓపెన్ స్కూల్) కోర్సు అధ్యయన ప్రణాళికలోనివై ఉండాలి. ఒకటి లేదా రెండు సబ్జెక్టులను TOC కై బదలాయించగా మిగతా మూడు లేదా నాలుగు సబ్జెక్టులను ఇంటర్మీడియట్ (ఓపెన్ స్కూల్) కోర్సులో ఎంచుకోవలసి ఉంటుంది. మీకిష్టమైతే అదనపు సబ్జెక్టును (6వ సబ్జెక్టుగా) కూడా ఎంచుకోవచ్చు.

మీరు TOC సదుపాయాన్ని వినియోగించుకోదల్చిన సబ్సెక్టుల పూర్తి వివరాలు, మార్కులను అడ్మిషన్ ఫారంలో తెలిపి, దానితో పాటు సంబంధిత బోర్డు వారు జారీచేసిన ఒరిజినల్ మార్కుషీటును జతపర్చాలి.

ఈ సదుపాయం పొందగోరే వారు ఇట్లు బదలాయించుకునే సబ్జెక్టులకై ఒక సబ్జెక్టుకు 150/- రూపాయల చొప్పున పరీక్షా సమయంలో చెల్లించాల్సి ఉంటుంది.

గమనిక: TOC సదుపాయం పొందగోరే అభ్యాసకునికి ప్రస్తుతం చదువుతున్న మీడియం, తాను చదివిన మీడియం ఒకటై ఉండాలి.

2.5 అడ్మిషన్ ఫీజు వివరాలు

(ఎ) SSC(ఓపెన్ స్కూల్) అడ్మిషన్ ఫీజు వివరాలు

టేబుల్ 3(A) : అడ్మిషన్ ఫీజు వివరాలు (ఆలస్య రుసుము లేకుండా)

కోర్సు SSC(ఓపెన్ స్కూల్)	జనరల్ కేటగిరి పురుషులు	రిజర్వుడ్ కేటగిరి ఎస్సీ, ఎస్టీ, బి.సి మైనార్టీ వర్గాలు, అశక్తత గలవారు, మాజీ సైనికోద్యోగుల పిల్లలు మరియు అన్నివర్గాల స్త్రీలు
(ఎ) రిజిస్ట్రేషన్ ఫీజు (అందరికి)	100/-	100/-
(బి) అడ్మిషన్ ఫీజు		
1. 5 సబ్జెక్టులకు	1300/-	900/-
2. ప్రతి అదనపు సబ్జెక్టుకు	150/-	150/-
3. ప్రతి సబ్జెక్టు మార్పుకు	150/-	150/-

(బి) ఇంటర్మీడియట్ (ఓపెన్ స్కూల్) అడ్మిషన్ ఫీజు వివరాలు

ఇంటర్మీడియట్ (ఓపెన్ స్కూల్) కోర్సుకు సంబంధించిన అడ్మిషన్ ఫీజు వివరాలు దిగువనున్న టేబుల్ 3(B)లో ఇవ్వబడ్డాయి. టేబుల్‌లో పేర్కొన్న ఫీజుకన్నా అదనంగా చెల్లించకండి.

టేబుల్ 3(B):

చెల్లించవలసిన ఇంటర్మీడియట్ (ఓపెన్ స్కూల్) అడ్మిషన్ ఫీజు వివరాలు (ఆలస్య రుసుము లేకుండా)

కోర్సు ఇంటర్మీడియట్ (ఓపెన్ స్కూల్)	జనరల్ కేటగిరి (పురుషులు)	రిజర్వుడ్ కేటగిరి ఎస్సీ, ఎస్టీ, బి.సి మైనార్టీ వర్గాలు, మాజీ సైనికోద్యోగుల పిల్లలు, అశక్తత గలవారు మరియు అన్ని వర్గాల స్త్రీలు
ఎ) రిజిస్ట్రేషన్ ఫీజు (అందరికి)	రూ. 200/-	రూ. 200/-
బి) అడ్మిషన్ ఫీజు		
1. 5 సబ్జెక్టులకు	రూ. 1400/-	రూ. 1100/-
2. ప్రతి అదనపు సబ్జెక్టుకు	రూ. 200/-	రూ. 200/-
3. ప్రతి సబ్జెక్టు మార్పునకు	రూ. 150/-	రూ. 150/-

- అడ్మిషన్ ఫీజు చెల్లించుటకు నిర్ణయించిన చివరి తేదీ అయిన తరువాత అడ్మిషన్ పొందాలనుకునే వారు టేబుల్ 3(A&B)లో ఇచ్చిన అడ్మిషన్ ఫీజుతోపాటు SSC కి 100/- లు ఇంటర్మీడియట్‌కు రూ. 200/- అదనంగా చెల్లించాలి.

నోటు : 1. మీరు చెల్లించిన అడ్మిషన్ ఫీజులోనే అధ్యయన సామాగ్రి, గుర్తింపు కార్డు అందజేయబడతాయి.

2. అడ్మిషన్ ఫీజులో రాయితీ (Concession) కోరే ఎస్సీ, ఎస్టీ, బి.సి. మైనార్టీ, మాజీ సైనికోద్యోగుల పిల్లలు, అశక్తత గలవారు తమ దరఖాస్తుకు మద్ధతుగా అవసరమైన డాక్యుమెంట్స్ జత చేయాల్సి ఉంటుంది. వివరాలు టేబుల్ 4లో ఇవ్వబడినవి.

3. ఒకసారి చెల్లించిన ఫీజు తిరిగి వాపసు చేయబడదు. లేక మరొక దానికి బదలాయించబడదు.

టేబుల్ 4 : SSC(ఓపెన్ స్కూల్) మరియు ఇంటర్మీడియట్ (ఓపెన్ స్కూల్)

ఫీజు రాయితీ (Concession) పొందగోరే రిజర్వుడు కేటగిరి అభ్యర్థులు జతచేయాల్సిన డాక్యుమెంట్లు ఈ క్రింది పట్టికలో ఇవ్వబడినవి.

కేటగిరి	జతపరచవలసిన డాక్యుమెంట్లు
ఎస్సీ,ఎస్టీ, బి.సి మైనార్టీలు	సంబంధిత తహశీల్దార్ లేక ఆర్డివోలచే జారీచేయబడిన ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్ (ఈ సర్టిఫికెట్ నందు కమ్యూనిటీ, వయస్సు, స్వస్థలం, నివాస చిరునామా వివరాలు ఉండాలి).
అశక్తత (Disabled) గలవారు	సంబంధిత మెడికల్ బోర్డుచే జారీ చేయబడిన సర్టిఫికెట్
మాజీ సైనికోద్యోగుల పిల్లలు	సంబంధిత జిల్లా సైనిక సంక్షేమాధికారిచే జారీ చేయబడిన సర్టిఫికెట్.

2.6 అడ్మిషన్ ఫీజు ఎలా చెల్లించాలి (How to pay admission fee)

నిర్దేశించిన అడ్మిషన్ ఫీజును **మీసేవ** కేంద్రంలో చెల్లించి అడ్మిషన్ ఫారంతో ఒక కాపీని జతపరిచి AI లో సమర్పించాలి. రెండవ కాపీని మీరు అడ్మిషన్ ఫారంకు, అడ్మిషన్ ఫీజుకు, అదనపు సబ్జెక్టు (ఆరవ సబ్జెక్టు) ఫీజుకు, TOC ఫీజుకు మరియు ఇతర ఫీజులకు సాక్ష్యంగా భద్రపరచుకోవాలి.

నిర్ణయించిన ఫీజు కంటే తక్కువ చెల్లించినను, A.I. కి కేటాయించిన సీట్ల పరిమితి దాటినను అభ్యాసకుల దరఖాస్తులను A.I. స్వీకరించినప్పటికీ ఆ దరఖాస్తు నిరాకరించడం జరుగుతుంది. దానికి APOSS ఎలాంటి బాధ్యత వహించదు.

2.7 SSC / ఇంటర్మీడియట్ ప్రవేశ విధానం మరియు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ :

- అభ్యాసకులు సంబంధిత AI (స్టడీసెంటర్)లో ప్రాస్పెక్టస్ కమ్ అప్లికేషన్‌ఫారమ్‌ను **ఉచితం**గా పొందవచ్చు.
- అభ్యాసకులు AI సెంటర్‌లో ఏ విధమైన చెల్లింపులు చేయనవసరం లేదు.
- ప్రాస్పెక్టస్‌ను జాగ్రత్తగా చదవాలి. అన్ని విధాల అర్హులైతే అప్లికేషన్‌లోని Appendix -A మరియు Appendix -B ను పూర్తి చేయాలి.
- పూర్తిచేసిన అప్లికేషన్ ఫారమ్‌ను, ధృవీకరణ పత్రాలను జతచేసి జనన ధృవీకరణ పత్రం, విద్యార్హత సర్టిఫికెట్, కులధృవీకరణ పత్రం (ఫీజు రాయితీ / మినహాయింపు వర్తించే వారికి) నివాసధృవీకరణ పత్రం (ఇతర రాష్ట్రాల / దేశాల అభ్యర్థులకు మాత్రమే), అశక్తత ధృవీకరణ పత్రం మొదలైన వాటితో కలిపి స్టడీ సెంటర్‌లో సమర్పించాలి.
- **మీసేవ** కేంద్రాల ద్వారా తగినంత ఫీజు (రిజిస్ట్రేషన్ ఫీజు మరియు అడ్మిషన్ ఫీజు) చెల్లించాలి. అభ్యాసకులు తమ వ్యక్తిగత కాపీని తమ దగ్గరే పెట్టుకోవాలి.
- స్టడీసెంటర్ కోఆర్డినేటర్ అభ్యాసకుల అర్హతల వివరాలతో తృప్తిపడిన తర్వాత అప్లికేషన్ ఫారంపై సంతకం చేసి AI స్టాంప్(సీలు) వేయాలి.
- సంబంధిత వివరాలను అభ్యాసకులు **మీసేవ** కేంద్రాల ద్వారా ఆన్‌లైన్ రిజిష్టర్ చేయాలి. సర్వీస్ చార్జ్ రూ. 25/- చెల్లించాలి.
- అభ్యాసకుని ఫోటోగ్రాఫ్ మరియు సంతకాన్ని స్కాన్‌చేసి అప్లికేషన్‌కు అప్‌లోడ్ చేయాలి.
- ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ అయిన తరువాత కోఆర్డినేటర్‌కు అప్లికేషన్ ప్రింట్‌అవుట్ కాపీని సంబంధిత పత్రాలతో కలిపి అందచేయాలి. ఈ ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ నిర్ణయించిన తేదీలోపు జరగాలి.
- ఆన్‌లైన్ అప్లికేషన్ ఫామ్ యొక్క ప్రింట్ అవుట్‌కాపీని, సంబంధిత ధృవీకరణ పత్రాలను జతచేస్తూ, జిల్లా సమన్వయకర్త (District Coordinate) కు అడ్మిషన్ తేదీ పూర్తి అయిన వారంలోపు AI కోఆర్డినేటర్ సమర్పించాలి.

- అసంపూర్ణంగా ఉన్న అప్లికేషన్ ఫామ్, అభ్యాసకుని ఫోటోల మరియు సంతకం లేని అప్లికేషన్ ఫామ్‌లు తిరస్కరించబడుతాయి.
- మీ సేవలో ఆన్‌లైన్ చేయడంతోనే మీ నమోదు గ్యారంటీ కాదు.
- జిల్లా విద్యాశాఖాధికారి ద్వారా నియమించబడిన అడ్మిషన్ కమిటీ మీ అప్లికేషన్ ఫారాలను పరిశీలించి మీ ప్రవేశాన్ని నిర్ధారణ చేస్తుంది.
- ప్రతి అభ్యాసకునికి ఇవ్వబడిన అడ్మిషన్ క్రమసంఖ్య, భవిష్యత్ కరస్పాండెన్స్ కోసం రికార్డ్ చేయాలి.

అడ్మిషన్ రద్దు :

మీ అడ్మిషన్ క్రింది కారణాల వలన రద్దు చేయబడుతుంది.

- అడ్మిషన్ ఫారం అసంపూర్ణంగా ఉన్నప్పుడు
- నిర్ణయించిన ఫీజు కంటే తక్కువ చెల్లించినప్పుడు
- అవసరమైన డాక్యుమెంట్లు సమర్పించనప్పుడు
- తప్పుడు డాక్యుమెంట్లు సమర్పించినప్పుడు
- కనీస వయస్సు లేనప్పుడు
- తప్పుడు సమాచారం ఇచ్చినప్పుడు

గమనిక : అడ్మిషన్ ఏ కారణంచేతనైనా రద్దు చేసిన పక్షంలో పునఃపరిశీలించడం, ఫీజును వాపసు చేయడం జరుగదు. ఒకవేళ అభ్యాసకుడు తప్పుడు డాక్యుమెంట్లను, తప్పుడు సమాచారమును ఇచ్చినట్లయితే చట్టపరంగా చర్యలు చేపట్టబడును.

SSC / ఇంటర్మీడియట్ (ఓపెన్ స్కూల్) అడ్మిషన్ ధృవీకరణ

సాధారణంగా మీరు సమర్పించిన అడ్మిషన్ ఓపెన్ స్కూల్ ధృవీకరించి గుర్తింపు కార్డును జారీ చేయడం జరుగుతుంది. తరువాత ఎప్పుడైనా అడ్మిషన్‌లో లోపాలు ఓపెన్ స్కూల్ దృష్టికి వస్తే గుర్తింపు కార్డు జారీ చేసినప్పటికి అడ్మిషన్ రద్దు చేస్తుంది. ఒకవేళ అభ్యాసకుడు పరీక్షలకు హాజరయినను ఫలితాలను నిలుపుదల చేస్తుంది.

గుర్తింపుకార్డు పొందిన వెంటనే అందులోని వివరాల్ని పరిశీలించుకోండి. అందులో ఏవైనా లోపాలున్నట్లయితే వాటిని సరిచేయుటకు వెంటనే A.I. దృష్టికి తేవాలి. ఈ గుర్తింపు కార్డును కోర్సు (ఓపెన్ స్కూల్) పూర్తి అయ్యేంత వరకు భద్రపరుచుకోవాలి. సాధారణంగా అభ్యాసకుడు దరఖాస్తు సమర్పించిన PCP లోనే కనీసం 50 మంది అభ్యాసకులున్నచో ప్రవేశం కల్పించబడుతుంది. అట్టి సెంటర్‌లో SSC లో అయితే 20 మంది ఇంటర్మీడియట్ అయితే 50 మంది కంటే తక్కువ, గరిష్టంగా 200 దాటి అభ్యర్థులున్నచో వారికి దగ్గరలోని వేరొక AI లో ప్రవేశం కల్పించబడుతుంది.

2.8 అడ్మిషన్ పొందిన పిదప కల్పించే ఇతర సౌకర్యాలు (Other facilities on admission)

(ఎ) SSC(ఓపెన్ స్కూల్)

డూప్లికేట్ గుర్తింపు (I.D) కార్డు జారీ : మీ గుర్తింపు కార్డుపోయినట్లయితే డూప్లికేట్ I.D కార్డు ఇవ్వబడుతుంది. మీ సంబంధిత A.I. కోఆర్డినేటర్‌కి దరఖాస్తు చేస్తూ దానితో పాటు ఈ క్రింది వాటిని జతపర్చాలి. అవి

1. డైరెక్టర్, ఓపెన్ స్కూల్, Hyd పేరున రూ. **50/-** రూపాయలు **మీ సేవ** ద్వారా చెల్లించవలెను, మరియు.
2. రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు దానిలో ఒకదానిపై మీ సంతకం ఉండి దానిని AI కోఆర్డినేటర్ అటెస్ట్ చేసి ఉండాలి.

(బి) ఇంటర్మీడియట్ (ఓపెన్ స్కూల్) డూప్లికేట్ గుర్తింపు (ID) కార్డు జారీ : మీ గుర్తింపు కార్డుపోయినట్లయితే డూప్లికేట్ I.D కార్డు ఇవ్వబడుతుంది. మీ సంబంధిత AI కోఆర్డినేటర్‌కి దరఖాస్తు చేస్తూ దానితో పాటు ఈ క్రింది వాటిని జతపర్చాలి. అవి

1. డైరెక్టర్, ఓపెన్ స్కూల్, Hyd పేరున రూ. **100/-** రూపాయలు **మీ సేవ** ద్వారా చెల్లించవలెను, మరియు.
2. రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు దానిలో ఒకదానిపై మీ సంతకం ఉండి దానిని AI కోఆర్డినేటర్ అటెస్ట్ చేసి ఉండాలి.

బి) సబ్జెక్టుల మార్పు / అదనపు సబ్జెక్టుల ఎంపిక

1. అడ్మిషన్ పొందిన 5 సంవత్సరాలలో ఆరవ లేదా అదనపు సబ్జెక్టును ఎంచుకొనే వీలుంది.
2. మీరు ఏదేని సబ్జెక్టు /సబ్జెక్టులను మార్పు చేయదలచినట్లయితే మొదటి సంవత్సరంలోని నాలుగు PCP ల లోపు జరగాలి. సబ్జెక్టు మార్పు కోసం రూ. 150/- మీసేవ కేంద్రం ద్వారా చెల్లించాలి.
3. అయితే మార్చుకున్న సబ్జెక్టుకు గాను 24 PCP లకు హాజరైతేనే ఆ సబ్జెక్టులో పబ్లిక్ పరీక్షకు హాజరయ్యే అవకాశం ఉంటుంది.
4. ఉత్తీర్ణత పొందిన సబ్జెక్టులను మార్చుకొనే వీలులేదు.

మీ దరఖాస్తు జిల్లా విద్యాశాఖాధికారి పరిశీలించి, అనుమతించిన పిమ్మట మీ సంబంధిత AI కో ఆర్డినేటర్‌కు తెలియజేయుటం జరుగుతుంది. మీరు కోరిన మార్పులకు అనుమతి లభించిందో లేదో సంబంధిత AI లో తెలుసుకోవాలి.

2.9 అక్రిడిటెడ్ ఇనిస్టిట్యూషన్ సమాచారం (Study Centre)

SSC(ఓపెన్ స్కూల్) / ఇంటర్మీడియట్ (ఓపెన్ స్కూల్)

మీరు ప్రవేశమునకు ఎంచుకున్న అక్రిడిటెడ్ ఇనిస్టిట్యూషన్ ఈ క్రింది సేవలను అందిస్తుంది.

- అప్లికేషన్ ఫారం మరియు ప్రాస్పెక్టస్‌లను అందిస్తుంది.
- మీరు పూర్తి చేసిన దరఖాస్తు ఫారమును స్వీకరిస్తుంది.
- అడ్మిషన్ నంబరును మరియు గుర్తింపు కార్డును జారీ చేస్తుంది.
- అధ్యయన సామాగ్రి (పాఠ్య పుస్తకాలు) ని ఉచితంగా అందిస్తుంది.
- ప్రతి సబ్జెక్టుకు 30 ముఖాముఖి తరగతులు (PCPs) నిర్వహిస్తుంది. అభ్యాసకుడు ప్రతి సబ్జెక్టుకు కనీసం 24 తరగతులకు తప్పనిసరిగా హాజరు కావల్సి ఉంటుంది. లేనిచో పబ్లిక్ పరీక్షలకు అనుమతించడం జరుగదు. ఒకవేళ పరీక్షకు హాజరైనా ఫలితాలు అసంపూర్ణమని ప్రకటించబడును.
- ప్రాక్టికల్స్ ఉన్న సబ్జెక్టులకు అదనంగా 48 తరగతులను నిర్వహిస్తుంది. అభ్యాసకులు ఇవి తప్పనిసరిగా హాజరు కావాలి.
- Open Basic Education Programme పై సమాచారాన్ని ఇస్తుంది.
- కోర్సుకు సంబంధించిన సందేహాలను, సమస్యలను నివృత్తి చేస్తుంది.
- సబ్జెక్టులలో మార్పుకోసం గానీ, అదనపు సబ్జెక్టు ప్రతిపాదనకు గానీ దరఖాస్తులను స్వీకరించి DEO అనుమతికై పంపుతుంది.
- పరీక్ష ఫీజుల తేదీలను, పరీక్షల టైం టేబుల్‌ను, వ్యక్తిగత ముఖాముఖి కార్యక్రమాల తేదీలను, హాల్ టికెట్స్ మరియు పరీక్షా కేంద్రాల సమాచారమును అందిస్తుంది.
- ఓపెన్ స్కూల్ ప్రకటించిన పరీక్షా ఫలితాలను, మార్కుల జాబితాలను, మరియు పాస్ సర్టిఫికెట్లను అందిస్తుంది.
- వృత్తి విద్యాకోర్సుల వివరాలు, కాలపరిమితి, ఫీజుల వివరాలు మరియు జిల్లాల్లో నిర్వహించు సంస్థల చిరునామాలను తెలియపరుస్తుంది.

3. ఓపెన్ స్కూల్‌లో విద్యాబోధన ప్రక్రియ (Instructional Process)

SSC(ఓపెన్ స్కూల్) / ఇంటర్మీడియట్ (ఓపెన్ స్కూల్) మరియు OBE లో చేరిన మీరు బోధనా విషయాలను సొంతంగా నేర్చుకోవల్సి ఉంటుంది. అనగా మీరు స్వయం అభ్యాసకులన్నమాట. ఇక్కడ బోధనా విషయాలను మీకు నచ్చిన విధంగా వీలైన సమయంలో చదువుకొనే అవకాశం వుంది. విద్యా బోధన ప్రక్రియ స్వయం అధ్యయన సామాగ్రిని చదవడం ద్వారా, దృశ్యశ్రవణ కార్యక్రమాల ద్వారా, PCP లో ముఖాముఖి తరగతులలో పాల్గొనడం ద్వారా మరియు ట్యూటర్ మార్క్డ్ అసైన్‌మెంట్లను పూర్తి చేయడం ద్వారా కొనసాగుతుంది.

3.1 స్వయం అధ్యయన సామాగ్రి (Self Learning Material)

SSC(ఓపెన్ స్కూల్) / ఇంటర్మీడియట్ (ఓపెన్ స్కూల్)

ప్రత్యేకంగా రూపొందించిన సబ్జెక్టు యొక్క స్వయం అధ్యయన సామాగ్రి AI ద్వారా మీకు అందజేయబడుతుంది. ప్రవేశం పొందిన AI లోనే మీరు ఎంచుకున్న బోధనా మాధమ్యంలో మీ యొక్క అధ్యయన సామాగ్రిని తీసుకోవాల్సి ఉంటుంది.

3.2 ముఖాముఖి తరగతులు (PCPs)

- **SSC(ఓపెన్ స్కూల్)**

ప్రవేశం పొందిన మొదటి సంవత్సరంలో ప్రతి సబ్జెక్టుకు 30 PCP తరగతులను సాధారణంగా వారాంతపు సెలవు దినాలలో (రెండవ శనివారం, ఆదివారం) PCP నిర్వహిస్తుంది. వాటిలో 24 PCP తరగతులకు అభ్యాసకుడు తప్పనిసరిగా హాజరు కావల్సి ఉంటుంది. ప్రాక్టికల్ ఉన్న సబ్జెక్టులకు 10 ప్రాక్టికల్ తరగతులు, 30 థియరీ తరగతులు నిర్వహించబడతాయి.

- **ఇంటర్మీడియట్ (ఓపెన్ స్కూల్)**

ప్రవేశం పొందిన మొదటి సంవత్సరంలో ప్రతి సబ్జెక్టుకు 30 PCP తరగతులను సాధారణంగా వారాంతపు రోజులలో మరియు సెలవు రోజులలో PCP నిర్వహిస్తుంది. ప్రాక్టికల్స్ ఉన్న సబ్జెక్టులకు 48 ప్రాక్టికల్స్ తరగతులు అదనంగా నిర్వహించబడతాయి. ఈ 48 తరగతులకు తప్పనిసరిగా హాజరు కావల్సి ఉంటుంది.

PCP తరగతులు ఉదయం గం. 9.30 నుండి సాయంత్రం గం. 4.30 లవరకు నిర్ణయించిన రోజులలో మరియు ప్రాక్టికల్స్ తరగతులు 8 A.M to 5 P.M. వరకు నిర్వహించబడతాయి. 30 రోజుల కాంటాక్టు ప్రోగ్రాం ప్రణాళిక మరియు 48 రోజుల ప్రాక్టికల్స్ తరగతుల షెడ్యూల్ 3.2(a) సెక్షన్‌లో ఇవ్వబడింది.

PCP తరగతులు పాఠ్యప్రణాళికను పూర్తి చేయుటకు ఉద్దేశించినవి కావు. నియత పాఠశాలలో మాదిరి తరగతి బోధన జరుగుతుందని ఆశించకూడదు. ఇక్కడి అధ్యాపకులు మీ సందేహాల నివృత్తిలో, సమస్యల పరిష్కారంలో తోడ్పడి అవసరమైన సలహాలను అందిస్తారు. మీరు 30 PCP తరగతులన్నింటికి హాజరు కావచ్చు. అయితే ప్రాక్టికల్‌కు సంబంధించి 48 తరగతులు తప్పనిసరి.

3.2(a) SSC(ఓపెన్ స్కూల్) / ఇంటర్మీడియట్ (ఓపెన్ స్కూల్) అకాడమిక్ షెడ్యూల్ (2015-2016)

క్రమ సంఖ్య	PCP షెడ్యూలు (2015-16)	మొత్తం PCP	ట్యూటర్ మార్క్డ్ అసైన్‌మెంట్స్ TMA ను సమర్పించవలసిన తేదీలు
	సెప్టెంబర్ 2015 : 20, & 27	02	అసైన్‌మెంట్ - I
1	అక్టోబర్ 2015 : 4, 10, & 25	03	2015 నవంబరు 22 మరియు 29
2	నవంబరు 2015 : 1, 8, 14, 15, 22, & 29	06	సంసిద్ధతా పరీక్ష - I
3	డిసెంబరు 2015 : 6, 12, 13, 20 & 27	05	అసైన్‌మెంట్ - II
4	జనవరి 2016 : 2, 8, 9, 16, 23 & 30	06	2016 జనవరి 23 మరియు 30 సంసిద్ధతా పరీక్ష - II
5	ఫిబ్రవరి 2016 : 6, 12, 13, 20 & 27	05	అసైన్‌మెంట్ - III
6	మార్చి 2016 : 6, 12, 13, 20, 21, 27	03	2016 మార్చి 20, 21 మరియు 27 మోడల్ పరీక్ష
	మొత్తం	30	
	ప్రాక్టికల్స్ (ఇంటర్మీడియట్)		
7	నవంబరు 2015 : 10 నుండి 15 వరకు	06	
	డిసెంబరు 2015 : 1, 6 & 15 నుండి 31 వరకు (డిసెంబర్ 24,25,26 కాకుండా)	20	ప్రాక్టికల్స్ రికార్డు తప్పనిసరిగా
	జనవరి 2016 :16 నుండి 31 వరకు	16	సమర్పించాలి.
	ఫిబ్రవరి 2016 : 1 నుండి 16 వరకు	06	
	మొత్తం	48	

1. 48 రోజులు ప్రాక్టికల్ తరగతులు PCP లలో నిర్వహించబడతాయి. (ప్రాక్టికల్స్ ఉన్న సబ్జెక్టులకు). ఈ తరగతులకు అభ్యాసకులు తప్పనిసరిగా హాజరుకావాలి.
2. స్టడీ సెంటర్ ఈ 48 తరగతుల అటెండెన్స్ సర్టిఫికెట్ మీకు ఇస్తుంది.
3. కో ఆర్డినేటర్ ఈ అటెండెన్స్ సర్టిఫికెట్‌ను NRs తో కలిపి ఓపెన్ స్కూల్‌కు సమర్పించాలి.
